# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 20, మే 2023 — 8 పేజీలు




ఎండవేడిమి ఉండడం వల్ల నిర్మానుష్యంగా మారిన రహదారి దృశ్యం

వివరాలు 2 లో..

## మండుతున్న ఎండలు

# జంకుతున్న ప్రజలు





*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలు మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగాయి. మధ్యాహ్నం వేళ ఎండలు మండిపోతున్నాయి. ఎండవేడికి ప్రజలు పగటివేళల్లో బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే భైంసా రహదారులు, ఎండ తీవ్రత అధికం కావడంతో వాహనాల రాకపోకలు అంతంతమాత్రంగానే ఉంటోంది. తప్పనిసరి అత్యవసర పరిస్థితుల వల్ల ఎండలో బయటకు వెళ్తున్న ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం పోలిస్తే ముధోల్ నియోజకవర్గంలో చలివేంద్రాల సంఖ్య తగ్గింది. దీనివల్ల ప్రజలు పదుల రూపాయలు వెచ్చించి తాగునీటి బాటిళ్లను కొనుగోలు చేయాల్సి వస్తోందని అంటున్నారు. కూలీ పనులకు వెళ్తున్న దినసరి కూలీలు, ఇతర అవసరాలకు బయటకు వెళ్తున్నవారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. అత్యవసరం అయితే తప్పా బయటకు రావడం లేదు....

## ఇంటర్మీడియెట్ ఫలితాలలో జిల్లాను మరోసారి ద్వితీయ స్థానంలో...

2లో...

# నిలపడం అభినందనీయం

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

ఇంటర్మీడియెట్ ఫలితాలలో కుమ్రం భీం జిల్లాను రాష్ట్రంలో మరోసారి ద్వితీయ స్థానంలో నిలుపడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.

## జిల్లా కేంద్రంలో వివాహిత

# దారుణ హత్య



- పట్టపగలే మంచిర్యాల మున్సిపాలిటీ ఎదురుగా కత్తులతో మహిళ పై దాడి
- మూడెకరాల భూమి కోసం హతమార్చిన రెండో భర్త మధు?

2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టపగలు వివాహితను అత్యంత దారుణంగా హత్య చేశారు. ఒకే ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు కత్తులతో మహిళపై దాడి చేసి హెచ్చరించిస్తూ వెళ్లిపోయారు. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. హత్య సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోటిపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన జనగామ స్వప్న (26) గత కొంతకాలంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ లో తన భర్త జనగామ రవితో కలిసి నివాసం ఉంటుంది.



## జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు

# పకడ్బందీ చర్యలు

2వ పేజీలో...



- మత్తు పదార్థాల నిర్మూలనపై రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వీడియో కాన్ఫరెన్స్
- జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

నకిలీ విత్తనాలు, గుడుంబా, దేశీదారు లాంటి మత్తు పదార్థాల నిర్మూలలపై శుక్రవారం రాష్ట్రంలోని కమిషనరేట్‌ల పరిధిలోని సీపీలు, జిల్లాల పరిధిలోని ఎస్పీలతో రాష్ట్ర హోంశాఖ మంత్రి మహబూద్ అలీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి ఎస్పి సురేష్‌కుమార్ ఐపీఎస్, పోలీస్ హెడ్ క్వాటర్స్ నుండి విసికి హాజరయ్యారు. నకిలీ విత్తనాలు, చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలైన గుడుంబా,దేశీదారు నిర్మూళన గురించి రాష్ట్ర పోలీస్ అధికారులకు హోంశాక మంత్రి పలు సూచనలు చేశారు.



## 2000 రూపాయల నోటు రద్దు అంటూ..

## సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న వార్త

*మందమర్రి, ప్రభాతవార్త*

శుక్రవారం సాయంత్రం సోషల్ మీడియాలో 2వేల నోట్ల ఉపసంహరణ సెప్టెంబర్ 30 డెడ్ లైన్ అని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దేశంలో మోడీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది 2వేల రూపాయల నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటూ నిర్ణయం తీసు కుంది. కొత్తగా 2వేల నోట్ల ముద్రణ ఉండదని, మార్కెట్‌లో ఉన్న నోట్లను బ్యాంకుల్లో మార్చు కోవాలంటూ 2023, మే 19వ తేదీన ఆర్బీఐ ప్రకటించింది.



వివరాలు 8 లో..

# మండుతున్న ఎండలు, జంకుతున్న ప్రజలు

ముధోల్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ముధోల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలు మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగాయి. మధ్యాహ్నం వేళ ఎండలు మండిపోతున్నాయి. ఎండవేడికి ప్రజలు పగటివేళల్లో బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే భైంసా రహదారులు, ఎండ తీవ్రత అధికం కావడంతో వాహనాల రాకపోకలు అంతంతమాత్రంగానే ఉంటోంది. తప్పనిసరి అత్యవసర పరిస్థితుల వల్ల ఎండలో బయటకు వెళ్తున్న ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం పోలిస్తే ముధోల్ నియోజకవర్గంలో చలివేంద్రాల సంఖ్య తగ్గింది. దీనివల్ల ప్రజలు పదుల రూపాయలు వెచ్చించి తాగునీటి బాటిళ్లను కొనుగోలు చేయాల్సి వస్తోందని అంటున్నారు. కూలీ పనులకు వెళ్తున్న దినసరి కూలీలు, ఇతర అవసరాలకు బయటకు వెళ్తున్నవారు ఎండవేడి



వల్ల తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. అత్యవసరం అయితే తప్పా బయటకు రావడం లేదు....ముధోల్ నియోజకవర్గంలో ముధోల్, భైంసా, కుభీర్, తానూర్, కుంటాల, బాసర, బస్టాండ్ పరిసర ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉంటాయి. అయితే ఎండ తీవ్రత వల్ల వాహనాల తాకిడి తగ్గిపోయింది. ఎండ వేడిమికి ప్రజలు భయంతో ముఖ్యమైన పనులు ఉంటే తప్పా పగటి వేళ బయటకు రావడం లేదు. ఇదే సందర్భంలో శీతల పానియాల విక్రయ కేంద్రాలకు మంచి ఆదాయం సమకూరుతోంది. వివిధ పనుల కోసం బయటకు వచ్చేవారు, దప్పిక తీర్చుకోవడానికి శీతల పానియాలు, పళ్ల రసాలను సేవిస్తున్నారు. చలివేంద్రాల సంఖ్య తక్కువ కావడంతో వీటిని తాగడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో పట్టణ శీతల పానియాల సంఖ్య పెరిగింది. అయితే అధికశాతం శీతల పానియాలు సేవిస్తే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఎండలో బయటకు వెళ్లినప్పుడు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను సలహాలను, సూచనలను నిపుణులు అందిస్తున్నారు. అంతేకాకుండా తప్పనిసరి పరిస్థితుల్లో ఎండకు వెళ్లినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వీటివల్ల ఎండ వేడి నుంచి ఉపశమనం కలగడమే కాకుండా వడదెబ్బకు గురికాకుండా ఉండవచ్చని అంటున్నారు.

# జిల్లా కేంద్రంలో వివాహిత దారుణ హత్య

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టపగలు వివాహితను అత్యంత దారుణంగా హత్య చేశారు. ఒకే ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు కత్తులతో మహిళపై దాడి చేసి హెచ్చరించిస్తూ వెళ్లిపోయారు. దీంతో స్థానికులు భయాందో ళనలకు గురయ్యారు. హత్య సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోటిపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన జనగామ స్వప్న(26) గత కొంతకాలంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ లో తన భర్త జనగామ రవితో కలిసి నివాసం ఉంటుంది. మృతురాలికి మూడు పెళ్లిళ్లుఐనట్టు సమాచారం మొదటి భర్త విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు. దీంతో అదే గ్రామానికి చెందిన వేల్పుల మధుతో వివాహం జరిగింది. అతడు నపుంసకులతో తిరగడం, భార్యను పట్టించుకోకపోవడంతో కుటుంబంలో వివాదాలు తలెత్తాయి. దీంతో ఆమె మధు నుంచి విడాకులు తీసుకుంది. అనంతరం జనగామ రవి అనే వ్యక్తిని పెళ్లి చేసుకుని జిల్లాలోని రాజీవ్ నగర్‌లో ఉంటుంది.



**-ఆస్తి కోసం హత్య చేసిన రెండవ భర్త?**

మృతురాలు జనగామ స్వప్న రెండవ భర్త వేల్పుల మధుతో కలిసి ఉన్న సమ యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితులకు మూడెక రాల భూమి పథకం ద్వారా భూమి పొందింది. విడాకుల అనంతరం ఈ భూమిపై వాటా కోసం చాలాసార్లు గొడవ పెట్టుకున్నాడు. పెద్దల సమక్షంలో ఒక ఒప్పందం కుదుర్చు కున్నప్పటికి గొడవ సద్దుమణగలేదు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో పని నిమిత్తం మృతు రాలి మాజీ భర్త బంధువుల అమ్మాయి రాజమణి ఫోన్ చేసి పిలువడంతో మంచిర్యాలకు వచ్చింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నుంచి రోడ్డు పై వెళ్ళుతున్న క్రమంలో ఒకే ద్విచక్ర వాహనంపై మృతురాలు మాజీ భర్త, అతని సోద రుడు రాజేష్, తండ్రి వెంకటితో కలిసి కత్తులతో దాడి చేసినట్లు స్థానికులు చెబు తున్నారు. సోషల్ మీడియాలో వచ్చిన వీడియోల ద్వారా వారిని మృతు రాలు కుటుంబ సభ్యులు గుర్తించి నట్లు సమాచారం. 3ఎకరాల భూమి కోసం ఈ హత్య చేసి ఉంటారని మృతురాలి బంధువులు తెలిపారు. స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల పోలీసులు మృతదేహన్ని పోసు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. మృతురాలి భర్త జనగామ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు

# మత్తు పదార్థాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** నకిలీ విత్తనాలు, గుడుంబా, దేశీదారు లాంటి మత్తు పదార్థాల నిర్మూ లలపై శుక్రవారం రాష్ట్రంలోని కమిష నరేట్‌ల పరిధిలోని సీపీలు, జిల్లాల పరిధిలోని ఎస్పీలతో రాష్ట్ర హోంశాఖ మంత్రి మహబూబ్ అలీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి ఎస్పి సురేష్ కుమార్ ఐపీఎస్, పోలీస్ హెడ్ క్వాటర్స్ నుండి విసికి హాజరయ్యారు. నకిలీ విత్తనాలు, చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలైన గుడుంబా,దేశీదారు నిర్మూళన గురించి రాష్ట్ర పోలీస్ అధికారులకు హోంశాక మంత్రి పలు సూచనలు చేశారు. నకిలీ విత్త నాలు, నిషేధిత మత్తు పదార్థాలు విక్రయి ంచిన వారిపైక కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఎస్పి సురేష్‌కుమార్ ఐపీఎస్ ఆదేశించారు. పోలీస్‌శాఖ మరియు ఎక్సైజ్ శాఖ సమన్వయంతో నిషేధిత పదార్థాల నిర్మూలనకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రైల్వే స్టేషన్, బస్టాండ్లు, గ్రామాల్లో రెక్కి



నిర్వహించాలని జిల్లా పోలీస్ అధికారులకు తెలిపారు. జిల్లాలో రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసిన, నాసిరకం ఎరువులను, కాలం చెల్లించిన ఎరువులు, కాలం చెల్లిన విత్తనాలు విక్రయించిన, సరఫరా చేసినా వారిపై క్రిమినల్ ఏసులు నమోదు చేస్తామని ఎస్పి తెలిపారు. అలాగే రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరించిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుండి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తన, ఎరువుల దుఖానాలపై దాడులు నిర్వహిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలను పూర్తి స్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేస్తామని తెలిపారు. నకిలీ విత్తనాల పట్ల ప్రతీ ఒక్క రైతు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా వ్యాపారస్తులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలు, గుడుంబా, దేశీదారు లాంటి నిషేధిత పదార్థాలు విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే స్థానిక పోలీసులకు గాని స్పెషల్ బ్రాంచ్ సిఐ సుధాకర్ 966676866, టాస్క్‌ఫోర్స్ ఎస్సై సందీప్ 8712575517లకు సమాచారం అందించాలని తెలిపారు. మత్తు పదార్థాలను ప్రోత్సహించే వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. వారు ఏ స్థాయి వారైనా చట్టరిత్య చర్యలు తప్పవని ఎస్పి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్, సీసీఎస్ ఇన్స్‌స్పెక్టర్ కరిముల్ల ఖాన్, డిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్ పవన్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్లు రాణా ప్రతాప్, నాగరాజు, బుద్దే స్వామి, శ్రీనివాస్, రామకృష్ణ, నరేందర్, సాదికర్ పాషా, ఎస్ఐ లావణ్య పాల్గొన్నారు.

# ఇంటర్మీడియెట్ ఫలితాలలో జిల్లాను మరోసారి ద్వితీయ స్థానంలో నిలవడం అభినందనీయం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఇంటర్మీడియెట్ ఫలితాలలో కుమ్రం భీం జిల్లాను రాష్ట్రంలో మరోసారి ద్వితీయ స్థానంలో నిలుపడం అభినందనీయమని జిల్లా




కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్‌తో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ యాజమాన్యం కళాశాలలతో విద్యను అభ్యసించి ఉత్తమ మార్కులు సాధించిన 22 మంది ఇంటర్మీడియెట్ విద్యార్థులకు అభినందిస్తూ ప్రశంసా పత్రాలు, పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం, ఈ సంవత్సరం రాష్ట్రంలో రెండో స్థానంలో ఫలితాల సాధనలో అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాళ్ల ప్రత్యేక దృష్టిసారించి ఉత్తమ ఫలితాలు సాధించారని అదే స్ఫూరినఇతో ముందు మంచి స్థానాలలో నిలిచే విధంగా కృషిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన ప్రిన్సిపాళ్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష సమావేశంలో ఓటు నమోదు పకడ్బంధీగా నిర్వహించాలి

**-- తహాశీల్దార్ కె. రమేష్**

ఓదెల, ప్రభాత వార్త:




ఓదెల మండలం తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ కె. రమేష్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఓటు హక్కు నమోదుపై వివిధ పార్టీల అభిప్రాయాలు తెలుపగా తహాశీల్దార్ కె. రమేష్ మాట్లాడుతూ.... 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకులకు ఓటు హక్కు నమోదు చేయించాలని చనిపోయిన వారు ఉంటే వారి డెత్ సర్టిఫికేట్ ద్వారా వారి ఓటు హక్కు తొలగించబడుతుందని, డబుల్ ఓట్లు ఉన్నట్లయితే ఆధార్ కార్డు అనుసంధానం చేసి వారికి ఒకటే కాడ ఓటు హక్కు ఉండేటట్లు చేస్తామన్నారు. మండలంలో ఆధార్ కార్డ్ అనుసంధానం 90 శాతం పూర్తయిందన్నారు. ప్రతి పార్టీ నాయకులుగా బూత్ లెవెల్ గా తొలగించడం డబుల్ ఓట్లు ఉన్నట్లయితే వారిని ఆధార్ అనుసంధానంతో ఒకే చోట ఉండేటట్లు చూడాలని దీనిని అఖిలపక్ష నాయకులు పకడ్బందీగా నిర్మించాలని కే. రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కోడం స్వామి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కొప్పుల రవి, బిఎస్‌పి పార్టీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి సాతూరి అనిల్, బిఎస్‌పి ఎపార్టీ మండల అధ్యక్షులు పల్లె ప్రశాంత్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాకేష్, బిఎస్‌పి సీనియర్ నాయకులు పల్లె సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు ఘనంగా సన్మానం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని విశ్వకర్మ భవన్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విశ్వబ్రహ్మణ విద్యార్థులను విశ్వబ్రహ్మణ శుక్రవారం అందజేశారు. విశ్వబ్రహ్మణ మనుమయ సంఘ నాయకులు పులిమామిడి చంద్రయ్య, శంభోజి శ్రీధర్, బొమ్మెన చంద్రయ్య, రత్నాకర్, సుతారి రాజశేఖర్, రవీంధర్, తదితరులు పాల్గొన్నారు

# బీసీ నాయకులను కించపర్చేలా మాట్లాడితే బీసీ ద్రోహిగా ప్రకటిస్తాం

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొంతమంది నాయకులు బీసీ నాయకుల గురించి కించపర్చే విధంగా మాట్లాడుతున్నారని, ఇలా మాట్లాడిన వారిని బీసీ ద్రోహిగా ప్రకటిస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రోజు తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ నాయకుల గురించి కించపర్చేలా మాట్లాడితే మీ పార్టీలకు సీటుకూడా రాకుండా చేస్తామని హెచ్చరించారు. మరోసారి బీసీ నాయకులను కించపర్చేలా మాట్లాడితే వారికి రాజకీయ సమాధి కడతామని హెచ్చరించారు. ఎక్కడి నుంచో వచ్చిన వ్యక్తికి సీటు ఇచ్చారని, ఇప్పటికే కొంతమంది బహిరంగంగా ప్రకటిసు_్నారని, మరోకొంత మంది బహిరంగంగా ప్రకటిస్తున్నారని , మీరు ఎన్నిక అయినప్పుడు అక్రమాలు చేయలేరా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా ఇంకోసారి బీసీ నాయకులపై బహిరంగ ప్రకటనలు చేస్తే వచ్చే ఎన్నికల్లో బీసీ ప్రజల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం కో కన్వీనర్లు సిరికొండ రమేష్,



కత్రోజు అశోక్‌చారి, కొట్టురి కిషన్, కార్యనిర్వాహక అధ్యక్షులు మర్కంటి జీవన్, గౌరవ సలహాదారు ఖమ్మం నర్సింలు, యువజన నాయకుడు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కడుపు మండిన అన్నదాత రోడ్డెక్కి నిరసన

**- ధాన్యాన్ని కోనుగోలు చేయాలని ఆందోళన**

**- గంటసేపు ఆందోళన నిలిచిపోయిన వాహానాలు**

మంథని - ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతను అన్నివిధాలుగా ఆదుకుంటామి చెప్పి టంతో పాటు రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరను చెల్లిస్తామని చెప్పిను వరిధాన్య కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకవచ్చి నెలరోజులు గడుసు_్న ఒక్కగింజకూడ కొనుగోలు చేయలేదని రైతులు ఆందోళనకు దిగటంతో పాటు వారి పండించిన వరిధాన్యాన్ని రోడ్డుపైన పోసి దగ్ధం చేశారు. శుక్రవారం మంథని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ని వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు పోసిన వరిధాన్యాన్ని నెలరోజులుకావస్తున్నను అధికారులు కొనుగోలు చేయటం లేదని దీనితో వర్షానికి ధాన్యాం కొట్టుకపోగా ఉన్నదాన్యం




రహదారిపైన వరి ధాన్యంపోసి నిప్పు పెట్టడంతో పాటు రోడ్డుపైన భైఠాయించి ఆందోళన చేశారు. ప్రభుత్వం చెప్పిన మాటలు విని కొనుగోలు కేంద్రం లో వరిధాన్యం పోస్తే నెలరోజులైన కాంటాపెట్టకపోవటం ఏమిటని వారు ప్రశ్నించారు. కాంటాపెట్టే వారికి 2కిలోలు అదనంగా కట్ చేస్తున్నారని అంతేకాకుండా మిల్లర్లు మరో 3కిలోలు తరుగు తీసుకుంటున్నారని వారు మొలకెక్తి బరువుతగ్గి అన్నివిధాఉగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు 2కిలోలు అదనంగా కోత పెట్టడటంతో రైతులు విసిగిపోయి మంథని - పెద్దపల్లి ప్రధాన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాన్ని దోచుకుంటున్న మిల్లర్లు, సెంటర్ నిర్వాహ కులపైన ఉన్నతాదికారులుచర్యలు తీసుకోవాలని వెంటనే కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలి వారు డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. రైతుల ఆందోలన ఉదృతం కావటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంథని తాహసీల్దార బండ ప్రకాశ్ సంఘటన స్తలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతులు చెప్పిన సమస్యలను విన్న తాహసీల్దార్ అక్కడి నుండి ఉన్నతాది కారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే ధాన్యం తరలించానికి లారీలను ఏర్పాటు చేసేవిధంగా చూశారు. లారీల కొరత సృష్టించటానికి లారీల అసోషియేషన్ కారణమని రైతులు పేర్కొన్నారు. త్వరితగతిన లారీలను తీసుక రావటానికి చర్యలు తీసుకుంటామని తాహసీల్దార్ రైతులకు హామి ఇచ్చారు. ఆయన వెంట ఆర్‌ఐ రాజబాబు, ఎస్సై వెంకటేశ్వర్ ఉన్నారు. దాదాపు గంటసేపు ప్రధానరహదారిపైన ఆందోళన చేయటంతో ఈరోడ్డుపైన వాహానాలు కిలోమీటర్లదూంర నిలిచిపోయాయి. ఈ అందోళన కార్యక్రమంలో రైతులతో పాటు జిల్లా కాంగ్రెస ్ కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరక్టర్ రావింకటి సతీష్, ఎరుకల ప్రవీణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లాకు సంబంధించి యువ ఉత్సవ్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యానారాయణ శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. యువ ఉత్సవ్ జిల్లా స్థాయి కార్యక్రమం జూన్ 2023లో నిర్వహిస్తామని, ఆసక్తి కలిగిన యువతీ, యువకులు నెహ్రు యువ కేంద్రం కరీంనగర్ కార్యాలయం 0878-2243604, 9177329258 నెంబర్లలో సంప్రదించి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి యువ ఉత్సవంలో 15 నుంచి 29 సంవత్సరాల లోపు యువతీ, యువకులు పాల్గొని, కవిత్వం, పెయింటింగ్, మొబైల్ ఫొటో గ్రఫీ, ఉపన్యాస పోటీలు, గ్రూప్, సాంస్కృతిక పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీ స్థాయిలో నగదు బహుమతులుంటాయని తెలిపారు. యువ ఉత్సవ్ పోటీలలో పాల్గొనే వారు లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి వెంకట మాధవ రావు, నెహ్రు యువ కేంద్రం జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్ రాంబాబు, ఎన్నికల డిటి ప్రవీణ్ తదితరులున్నారు.



# నిర్మల్ వార్త

# జౌళినాళ పూడికతీత పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని రాంరావుబాగ్ కాలనీలో గల జౌళీనాళ పూడికతీత పనులను నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వర్షాకాలంలో జౌళీ నాళలో చెత్త చెదారం పేరుకుపోయినట్లయితే మురికినీరు ప్రవహించక, ప్రవాహానికి ఆటంకం కలిగి దుర్గంధం వెదజల్లుతుందని, ముందస్తు చర్యల్లో భాగంగా పూడికతీత పనులను చేపట్టినట్లు వివరించారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు మురుగు కాల్వల పూడిక తీయిస్తున్నట్లు పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన


పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని వివిఎల్‌జి మల్లేశం పెట్రోల్ బంకర్‌లో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్, అగ్నిమాపకులు బి.శ్రావణ్ కుమార్, సంబంధిత అధికారులున్నారు.

## ఈవోను సస్పెండ్ చేయాలని వార్డు సభ్యుని నిరాహార దీక్ష

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ ఈవో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని, అధికార పార్టీ సర్పంచ్ గాండ్ల సుమతి చేపడుతున్న అక్రమ ఇంటి నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపిస్తూ... ఈవోను రాజును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనగా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పాలక వర్గ సభ్యుడు తొమ్మిదవ వార్డు మెంబర్ బుర్ర రాములు గౌడ్ శుక్రవారం ఒక రోజూ నిరాహార దీక్షకు దిగారు. దీంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో అదే వీధిలో నిర్మాణం చేపట్టిన వారిని సెట్ బ్యాక్ లేదని నోటీసులు జారీ చేసినప్పుడు వారికి పాటించిన నియమ, నిబంధనలు అధికార పార్టీ సర్పంచ్‌కు వర్తించవా అని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణం కాకపోతే రాత్రికి రాత్రే స్లాబ్ నిర్మాణ పనులు ఎందుకు చేపట్టాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలని, ఈవోకు, మండల అధికారులకు ఫోన్ చేస్తే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఈవోను వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా బుర్ర రాములు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఈవోను వివరణ కోరగా, అలాంటిదేమీ లేదని, నియమ, నిబంధనల ప్రకారమే నిర్మాణం ఉందని తెలిపారు.

# రోడ్డు విస్తరణ సర్వే పనులను అడ్డుకున్న బాధితులు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



ఎన్‌హెచ్-63 రోడ్డు విస్తరణకు జరుగుతున్న సర్వే పనులను లక్షెట్టిపేట పురపాలకలోని ఇటిక్యాల వద్ద శుక్రవారం బాధితులు అడ్డుకున్నారు. గత మూడు రోజులుగా హాజీపూర్ మండలం ముల్కల వద్ద నుంచి విస్తరణ సర్వే నడుస్తుంది. అందులో భాగంగా సర్వేయర్లు ఇటిక్యాల వద్దకు చేరుకోగా తెలుసుకున్న లక్షెట్టిపేట పురపాలక, దండేపల్లి మండలం పరిధిలోని బాధితులు అడ్డుకోని వాగ్వాదానికి దిగారు. ఇక్కడ సర్వేకు ఆదేశాలే ఎమైనా ఉన్నాయా అని ప్రశ్నిస్తూ ఎన్‌హెచ్-63 మంచిర్యాల పీడితో ఫోన్లో మాట్లాడారు. దీనికి స్పందించిన ఆయన ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చేంత వరకు లక్షెట్టిపేట పురపాలక పరిధిలో సర్వే చేయవద్దని సర్వేయర్లను ఆదేశించారు. దీంతో ఆ సర్వేయర్లు తమ సర్వేను నిలిపివేశారు.

## ఎండకాలం వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ఏరియా కెకె ఓ.సి.పిలో వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సింగరేణి వైద్యాధికారి డాక్టర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ఎండలో ఎక్కువ సేపు తిరగవద్దన్నారు. నీరు ఎక్కువ తీసుకోవాలని శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని నిమ్మరసం, పండ్ల రసాలు తాగాలని ఆహారపు అలవాట్లు మార్పులు చేసుకోవాలని ఎండలో వెళ్లేటప్పుడు తలకు టోపి లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి అన్నారు. వేపుడు పదార్థాలు తినవద్దని మద్యపానం మాంసం తగ్గించాలని ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు బీపీ ఉన్నవారు తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెకె ఓ.సి.పి ఇంచార్జి మేనేజర్ కుష్వా, సంక్షేమ అధికారి సత్యనారాయణ, టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరి ముగేందర్, ఏఐటియూసి ఫిట్ సెక్రటరి కుమారస్వామి, ఉద్యోగులు అధికారులు పాల్గొన్నారు.



# లలితా సహస్రనామ పఠనంతో అభీష్ట సిద్ధి

**108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప**

**-పాలాస ఆలయంలో ఘనంగా కుంకుమార్చన**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

లలితమాత సహస్రనామ పఠనంతో అమ్మవారిని ఆర్చిస్తే అభీష్టసిద్ధి కలుగుతుందని పొలాసలో కొలువైన 108 శ్రీ చక్రసహిత లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితమాత అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శ్రీ లలితామాత నామ స్తోత్ర పారా యణం స్వరూప ఆధ్వర్యంలో భక్తులు, సుహాసినిలు, భక్తి శ్రద్ధలతో లలితా సహస్ర నామ పారాయణం, మణిద్వీప వర్ణన గావించారు. మహిళలు శ్రీ చక్రాలను కుంకు మార్చన చేశారు. ఈ సందర్భంగా చెల్లం స్వరూప మాట్లాడుతూ అమ్మ కృప కటాక్షాలు అందరిపై ఉండాలని వేడుకున్నారు. అమ్మ వారిని ఏ రూపంలో పూజించినా లలితా సహస్రనామ పారాయణం చేయడం వల్ల అపారమయిన ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. మణిద్వీప వర్ణన చేయడం వల్ల అంతా మంచే జరుగు తుందని స్వరూప అన్నారు. కార్యక్ర మానం తరం హాజరైన భక్తులకు అన్న దానం నిర్వ హిం చారు. ఈ కార్య క్రమంలో పాంపట్టి రవీందర్, మారం కైలాసం, జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, విజ్ఞాన్ రవీందర్ రావు, వేముల కేశ వరెడ్డి, చెల్లం సత్తయ్య, సుహాసినిలు పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, పూటురి కళ్యాణి, పెద్ది అర్చన, లక్ష్మి, సుజాత, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# మిల్లర్ల దోపిడితో రైతులు నష్టపోతున్నారు

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి రూరల్ / మల్లాపూర్ - ప్రభాతవార్త :



మిల్లర్ల దోపిడితో రైతులు నష్టపోతున్నారాని

ప్రభుత్వం మిల్లర్ల దోపిడిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. శుక్రవారం మెట్‌పల్లి మండలంలోని మేడిపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను, మల్లాపూర్ మండలం లోని ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రంను జువ్వాడి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును జువ్వాడితో తెలువు కున్నారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి కృష్ణారావు చెమటోడ్చి పండించిన పంటను అమ్ముదానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తే త్వరితగతిన కొనుగోళ్ళు చేపట్టకపోవడం, ఒక క్వింటాల్‌కు వడ్లు మూడు నుండి ఐదు కిలోల అధిక తూకం వేయడం, అధిక తూకం తర్వాత కూడా మళ్ళీ కటింగ్ చేయడం, కొనుగోళ్ళకు తగ్గట్లు సమయానుసారం లారీలు వచ్చేలా చర్యలు లేకపోవడం ఇలా నానా ఇబ్బందులకు రైతులను గురి చేస్తున్నారాని తెలిపారు. వీట క్వింటికి పరిష్కారం చూపుతూ అమెరద యోగ్యమైన రీతిలో కొనుగోల్లు కొనసాగించాలని కోరుట్ల నియోజకవర్గం తరుపున రైతుల పక్షాన నిలబడి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్య క్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయ కులు కొమొరెడ్డి లింగారెడ్డి, నాయకులు అంద మారుతి, చాకలి రాజన్న, శేఖర్, ఏనుగు రాజేందర్, రవీందర్‌రెడ్డి, నూతుల జీవన్‌రెడ్డి, లింగారెడ్డి, నారాయణ, ప్రసాద్, కలాలి నర్స య్య, మిట్టపల్లి జలపతిరెడ్డి, బాజోజి సత్య నారాయణ, పోతు శేఖర్, మక్కాల శ్రీహరి, అచ్చా శ్రీను, బియ్యం నారాయణ, గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## అంబలి పంపిణీ, చలివేంద్రం ప్రారంభం

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



పుస్కూర్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఫిలిం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుస్కూరి రామ్మోహన్ రావు చేయూతతో లక్షెట్టిపేట కరీంనగర్ చౌరస్తాలో అంబలి పంపిణీ, చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బియ్యాల తిరుపతి, ముత్తె నారాయణ, తిప్పని చంద్రమౌళి, బాణాల రమేష్, కిషన్, ఎనగందుల సుధాకర్, మంద రాకేష్ పటేల్, సముద్రాల వేణుగోపాల్, మండల నాయకులు పుస్కూరి శ్రీనివాసరావు, దొమ్మటి సత్తన్న, బొద్దు శంకర్, చుంచు తిరుపతి, మైనారిటీ నాయకులు ఆఫీస్ నయీం, నాయకులు లింగంపల్లి సత్తయ్య, లింగంపల్లి మనోహర్, ముత్తె రాజన్న, బండ రాకేష్, ముత్తె మహేష్, చిట్ల విష్ణు సాయి, శాంతపురి కిషన్, పొన్నం అజిత్, రాహుల్, నాంపల్లి వెంకటేష్, గడిగొప్పుల కమలాకర్, చుంచు తిరుపతి, లక్షెట్టిపేట మున్సిపాలిటీ నాయకులు, దండేపల్లి నాయకులు, హాజీపూర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ జాబితాపై అభ్యంతరాలను మే 23లోగా తెలియజేయాలి

**- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి రూపొందించిన మెరిట్ జాబితాలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే మే 23 సాయంత్రం 5గంటల లోగా తెలియజేయాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో గల తెలంగాణ డయాగ్నోస్టిక్ డిస్ట్రిక్ హబ్‌లో ఖాళీగా ఉన్న పోస్టులు, జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న సివిల్ అసిస్టెంట్, సర్జన్ స్పెషలిస్ట్ (జనరల్ మెడిసిన్), సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల తాత్కాలిక ప్రతిపాదన భర్తీ కోసం ఏప్రిల్ 20న నోటిఫికేషన్ విడుదల చేసి మే 17న ఇంటర్వ్యూ నిర్వహించామని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన చేసిన అభ్యర్థుల జాబితాను మే 20న ఉదయం 11గంటలకు జిల్లా సూపరింటెండెంట్ కార్యాలయం, జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి నోటీసు బోర్డుపై, జిల్లా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అన్నారు. మెరిట్ జాబితా పట్ల ఏమైనా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో మే 23 సాయంత్రం 5గంటల లోగా తెలియజేయాలని, తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలుండవని తెలిపారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు మరింత మెరుగు పరచాలని అధికారులకు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ మంద మకరంద ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం మండలంలోని మెట్లచిట్టాపూర్, వెల్లుల్ల గ్రామాలలో చేపడుతున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కాలినడకతో అడిషనల్ కలెక్టర్ పర్యటించి పారిశుద్ధ్య పనుల నిర్వహణను, మురికి కాలువలను ఆయన పరిశీలించారు. వీధుల్లో పేరుకు పోయిన చెత్తా చెదారంను తొలగించాలని, పారిశుద్ధ్యం పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో చేపడుతున్న స్పెషల్ డ్రైవ్‌కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజలకు తడిపొడి చెత్తపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతతో పాటు మరుగుదొడ్డి నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని, నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ రజిని తిరుపతి, డిపిఒ నరేష్, ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, డిఎల్‌పిఒ శ్రీనివాస్, ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఎపిఒ తిరుపతిరావు, కార్యదర్శి దివ్య, వైద్య, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఆ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట రేషన్ డీలర్ల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ రాష్ట్రంలోని రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రూ. 30 వేలు చెల్లించాలని గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. చాలీచాలనీ కమీషన్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఎంఎల్ఎస్ పాయింట్‌లో వేయింట్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, ఇతర నిత్యవసర సరుకులు పంపిణి చేసేలా చూడాలని పలు డిమాండ్‌లు చేశారు. రేషన్ డీలర్ల సమస్యలు నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకుండే వచ్చే నెల 5 నుండి దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రేగొండ కేశవరావు, ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు, జిల్లా నాయకులు ఆత్మారాం, సత్యనారాయణగౌడ్, తదితరులు ఉన్నారు.

# జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు ఆదర్శ విద్యార్థులు ఎంపిక

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు జాతీయ ప్రతిభా ఉపకారవేతనాలకు (ఎన్ఎంఎంఎస్) నేషన్ మీన్స్ కమ్ మెరిటన స్కాలర్‌షిప్) ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీద్ తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 17న 8వ తరతి విద్యార్థులకు నిర్వహించిన ఎంపిక పరీక్షలో కనబర్చిన ప్రతిభ ఆధరంగా గుండేటి వర్షిత్, వి.సాయి చరణ్, ముంజం అక్షిత, జి.అంజలి, ఇరుకుల్ల క్షమన్, ఉమేజానాజ్, కె. వంశీ, ఈ.తరుణ్.కె. రోహిత్, సాయి ప్రసన్న, ప్రణతి, దుర్గం అలేఖ్య, అంజన్న , వైష్ణవి, శ్రీప్రత్యుమాన్, దేవరాజ్,అభిరామ్, సాద్విక, జోయెల్‌లు ఎంపికైనట్లు తెలిపారు. మార్కుల పరంగా జిల్లాలో మొదటి 6 స్థానాలు మోడల్ స్కూల్ విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. మొత్తం ఎంపికైన విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాల రాష్ట్ర స్థాయి 3వ స్థానంలో నిలిచిందని తెలిపారు. జిల్లా నుండి 37 మంది ఎంపికవగా అందులో 19 మంది మోడల్ స్కూల్ విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం నుండి 9వ తరగతి నుండి ఇంటర్ వరకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున మొత్తం 48 వేలు ఉపకార వేతనం వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్‌కట్ చేసి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటి చైర్మన్ ప్రేమ్‌కుమార్, తల్లిదండ్రులు అభినందించారు.

# ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని అప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని ఆసిఫాబాద్ ఎస్ఐ రమేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్‌లో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ పదో తరగతి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్ అధ్యక్షుతన నిర్వహించిన ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి తుడుం దెబ్బె రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్యతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ దశ అత్యంత ముఖ్యమైందని అన్నారు. లక్ష్యం ఉన్నప్పుడే విజయం సాధ్యమమవుతుంద న్నారు. సామాజిక మాధ్యమాలను ఎక్కువగా వాడకుండా అవసరం మేరకు వాడుతూ అనుకున్న లక్ష్యాలు సాధించాలని అన్నారు .పోచయ్య మాట్లాడుతూ విద్యతోనే గుర్తింపు వస్తుందని బాగా చదివి తల్లిదండ్రులకు పేరు తీసుకు రావడంతో పాటు జాతి ఔన్నత్యానికి తోడ్పాటు అందించాలన్నారు. విద్యార్థులు తమకు తాముగా అభివృద్ధి చెంది ప్రాంతం జాతి అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విజయ్, ఉపాధ్యాక్షుడు కోవ విజయ్,



కాగజ్‌నగర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంగీత, రాయిసెంటర్ జిలాఈ్ల గీతేదార్ కుడుమేత యశ్వంతరావు, నిర్వాహకులు చిలారి మరళీ, ప్రకాష్, శ్రీనాత్ పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువ శక్తిని మేల్కొలిపే దిశగా రాజీవ్‌గాంధీ యత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌ను సిర్పూర్ నియోజకవర్గంలోని 16 నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ ఓబీసి చైర్మన్, రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా కోఆర్డినేటర్ దాసరి వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండవ బహుమతి స్మార్ట్‌ఫోన్, మూడో బహుమతి ట్యాబ్‌లెట్ మరియు ప్రత్యేక బహుమతులు స్మార్ట్ వాచ్‌లు, ఇయర్ పాడ్లు, హార్ట్ డ్రైవ్‌లు, పవర్ బ్యాంకులు మరియు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్‌కు ప్రత్యేక బహుమతి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ పరీక్షను జూన్ 2న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జనరల్ నాలెడ్జ్, మల్టిపుల్ చాయిస్ 60 ప్రశ్నలు 60 నిమిషాలు ఉంటుందని రిజిస్టేషన్ వెబ్ లింగ్‌తో కూడిన ఎస్ఎంఎస్‌ను పొందడానికి మిస్డ్ కాల్ ఇవ్వవలిసిన నెంబర్ 7661899899కు ఇవ్వాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత వెబ్‌సైట్ లేదా 8142903456, 8142803456 నెంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.



కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

దహెగాం, ప్రభాతవార్త :




వీఆర్ఏలు కొద్ది కాలం క్రితం తమని క్రమబద్ధీకరించాలని కోరుతూ సమ్మె నిర్వహించారు. సానులకూంగా స్పందించి వారితో చర్యలు సఫలం చేసినారు. ప్రభుత్వం కేబినెట్‌లో వీఆర్ఏలని రెగ్యూలర్ చేస్తామని ఆమోదం తెలిపారు. శుక్రవారం దహెగాం మండల వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమలంఓ గౌరవ అధ్యక్షుడు మారుతి, అధ్యక్షులు సాయి కుమార్, ఉపాధ్యాక్షులు జుమిడి విజయ్‌కుమార్, జిల్లా కో కన్వీనర్ వసంత్‌రావు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## చౌకా గ్రామ రైతులు ధర్నా

దహెగాం, ప్రభాతవార్త :



చౌక గ్రామానికి చెందిన రైతులు చౌకా ఎక్స్‌రోడ్డు వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ధాన్యంలో నాణ్యత ప్రకారం 3శాతం మించి ఉంటే ముడుచుకొని పొయిన ధాన్యం ప్యాడి క్లీనర్ చేసిన క్లీన్ అవడం లేదని మిల్లర్లు కట్ చేస్తా అనడంతో రైతులు ధర్నాకు దిగినారు. వ్యవసాయ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, వ్యవసయాధికారులు మిల్లర్లతో ,రైతులతో చర్చలు జరిపి కొనుగోలు చేయడానికి ఒప్పించారు. రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శోభన్, వెన్నెల, సీఈఓ బక్కయ్య సెంటర్ కో ఆర్డినేటర్ జీవన్, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించిన ఏఈఓ సుష్మిత

దహెగాం, ప్రభాతవార్త :



దహెగాం మండలంలోని గెర్రె గ్రామంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంను శుక్రవారం ఏఈఓ సుష్మీత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో 17 శాతం తేమ ఉండే విధంగా వరిధాన్యంను ఆరబెట్టాలని రైతులకు సూచించారు. రైతులు ఆరబోసిన వరిధాన్యం పరిశీలించారు. ధాన్యంలో తాలు, రాళ్లు, రంగుమారిన ధాన్యం ఎంత శాతం ఉందో పరిశీలించారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# సుందరయ్య అడుగు జాడల్లో నడవాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



దేశంలో ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి దేశ ప్రజలు సుందరయ్య స్ఫూర్తితో పోరాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న సుందరయ్య దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలి అని ఆకాంక్షించారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం రావాలని కోరారు. మొట్టమొదటి పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడుగా ఈ దేశం అభివృద్ధికి అనేక రకాల ప్రయత్నం చేశారు. నాటి నెహ్రూ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేశారు. నెహ్రూ కూడా సుందరయ్యను అభిమానించే వాడు, ఆయన చేసిన సూచనలను స్వీకరించే వాడన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, అన్నమొళ్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఎం.గంగన్న, బైరి సోమేశ్, నాయకులు లంక జమున, కె.లలిత పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గోపతి ఉజ్వల (25) గురువారం అర్ధరాత్రి కుటుంబ కలహాలతో తన సొంత ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జైనథ్ మండలంలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన ఉజ్వల మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గోపతి సంతోష్‌తో వివాహం జరిగి ఆరు సంవత్సరాలు అయింది. అయితే కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. చికిత్స నిమిత్తం 108 ద్వారా ఆదిలాబాద్ లోని ప్రభుత్వ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో మరణించింది.



వివాహిత ఉజ్వల ఆత్మహత్యకు గల కారణాలను ఇంకా తెలియలేదు. దీనిపై జైనథ్ మండల తహసీల్దార్ ఆర్ రాఘవేంద్రరావు, మండల ఏఎస్సై ఆత్మరామ్ శుక్రవారం శవ పంచనామ నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ మార్చురీకి తరలించారు. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నారు. ఈమేరకు జైనథ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని ఎంద గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గుండాల ప్రకాష్ కవిత కుమారుడు గుండాల సునీల్ మహారాష్ట్రకు చెందిన రాణిని వివాహం చేసుకోగా స్థానిక సర్పంచ్ యశోద తనాజీ ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఈవిషయం తెలుసుకున్న శ్రీరామ జాదవ్ వెంటనే స్పందించిన శ్రీరామ్ జాదవ్ ఎంద గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి పెండ్లి ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఏ సహాయ సహకారాలు అవసరం ఉన్నా నాదృష్టికి తీసుకు రావాలని తెలిపి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దవులే బాలాజీ, లంబాడా జేఏసీ నాయకులు నారాయణ, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, స్థానిక సర్పంచ్



యశోధ, తానాజీ, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు దేవిదాస్ పవర్, సామాజిక కార్యకర్త అంజాద్ ఖాన్ పాల్గొన్నారు.

# చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలి

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని 42 గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాలలో గల పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదిలాబాద్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జైనథ్ మండలంలోని బెల్లూరి, మాకోడ, జైనథ్ గ్రామాలను ఆకస్మికంగా తనికీ చేసి పారిశుధ్య పనులను డీపీఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే వర్షాకాల దృష్టిలో ఉంచుకొని వాటర్ ట్యాంకులను, మురికి కాల్వలను, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని సంబంధిత సర్పంచులను, గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ వెంకటరాజు, జైనథ్ గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, గ్రామ కార్యదరి ఖాజ ముజిముద్దిన్ పాల్గొన్నారు.

# జీవవైద్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



జీవవైవిధ్యం మానవ మనుగడకు అత్యంత అవసరమైనందున ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరుల పరిరక్షణకు కృషి చేయాలని జీవ వైవిధ్య యాజమాన్య మండలి జిల్లా కో ఆర్డినేటర్ సోన్ కాంబ్లే గోపినాథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగ గాంధారి సుంకట్ రావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు జీవ వైవిధ్యం అత్యంత అవశ్యకమైన ప్రకృతి ప్రసాదించిన జీవవైవిద్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల ఎంపీఓ సంతోష్, పంచాయతీ ఈఓ సంజీవరావు, ఐకేపీ సీసీ బామ్నే శ్రీరామ్, అటవీ శాఖ బీట్ ఆఫీసర్లు అరుణ్, రాజు, టీఏ సంజీవ్, ఆశవర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సింహులపేట, మే 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్నటువంటి 23వేల మంది విఆర్ఏలను రెగ్యులర్ చేస్తామని క్యాబినేట్‌లో సిఎం కేసిఆర్ ప్రకటించడం పట్ల శుక్రవారం మండల కేంద్రంలో విఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## పర్యావరణంపై అవగాహన

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తలమడుగు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ వీధులలో అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా గ్రామాల్లో పర్యావరణంపై నీళ్లపై అవగాహన కల్పించారు. ఎంపీఓ దిలీప్‌కుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని పర్యావరణాన్ని కంటికి రెప్పలా చూసుకోవాలని, నీళ్లను చూస్తూ వాడుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అశోక్, మహిళా సంఘాల నాయకురాలు కటిపెల్లి సునీతారెడ్డి, ఐకేపీ సీసీలు ఆశమ్మ, స్వామి అంగన్‌వాడీ టీచర్లు,రమణ, మంజుల, పద్మ, ఆశ వర్కర్లు లక్ష్మి, సృజన్, కారోబార్ కృష్ణయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డులో సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవా అధ్యక్షులుగా బండారి లక్ష్మీ నర్సయ్య, అధ్యక్షుడిగా బోడికే దళితానంద్, ప్రధాన కార్యదర్శిగా ఆత్రం జగదీష్, ఉపాధ్యక్షుడిగా మడావి సురేష్, సంయుక్త కార్యదర్శులుగా కాంబ్లే భగవాన్, కోశాధికారిగా పవార్ శివాజీలను ఎన్నికయ్యారు. సలహాదారులుగా థిట్టే నాందేవ్, బాలాజీ, రాంకుమార్, సోన్ కాంబ్లే వికాష్, శైలేందర్ పాల్గొన్నారు.

## గిరిజన మహిళలు కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



గిరిజన మహిళలు ఉచిత కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోండని వడగావ్ సర్పంచ్ ఆత్రం రత్నబాయి అన్నారు. శుక్రవారం వడగావ్ గ్రామంలో హెల్ప్ వీల్ ఫౌండేషన్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆత్రం రత్నబాయి మాట్లాడారు. గ్రామీణ పరిసరాల ప్రాంతాలలోని మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్ప్ వీల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంబ్లే అతీష్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిడిఎంఎ ఆదేశాల మేరకు మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు సూచనలతో శుక్రవారం నుండి మే 27 వరకు అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 9వ వార్డులో చేపట్టిన పారిశుధ్య పనులను కమిషనర్ అన్వేష్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వార్డులలో ఉన్న చెత్తా చెదారాన్ని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను మరియు నిర్మాణాలచే వెలువడిన వ్యర్థాలను మున్సిపల్ సానిటేషన్ సిబ్బందితో తొలగించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా వారు నివసిస్తున్న ఇంటిపక్కల చెత్తా చెదారం ఉంటే మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని అలాగే వార్డులలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను మున్సిపల్ వార్డు అధికారులు గుర్తించి దాదాపు 70 మందికి నోటీసులు ఇవ్వడం కూడా జరిగిందన్నారు. రానున్న వర్షాకాలంలోపే శిథిలావస్థలో ఇంటిలో నివసిస్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే కౌన్సిలర్ దృష్టికి లేదా అధికారుల దృష్టికి, మా దృష్టికి తీసుకువస్తే సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ కిరణ్, వార్డు ఆఫీసర్ మురళి, జవాన్ అయితం మహేష్, సిస్టం మేనేజర్ వంశీకృష్ణ, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం

## సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు స్కైలాబ్ బాబు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

విలువలు త్యాగాలు నిరాడంబతరకు నిలువెత్తు నిదర్శనమైన ఆదర్శ ప్రజానేత సిపిఎం అగ్రనేత సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సుందరయ్య 38 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా తన కుటుంబంలోనే సాంఘిక సంస్కరణ ఉద్యమానికి ప్రారంభించి తన వాటను ప్రజలకు పంపిణి చేసిన మహానీయుడు అని అన్నారు. నేటి భూర్జువ రాజకీయ నాయకులతో స్వార్యం అణిచివేత దోపిడి వంటి లక్షణాలు పెరిగి ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్రలు ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉదృతం చేయాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, ముషం రమేష్, నాగరాజు, విమల, అరుణ్, అశోక్, శ్రీధర్, సదానందం, పద్మ, ప్రశాంత్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు భవన నిర్మాణ పనులకు భూమిపూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డిసేవ సంక్షేమ సంఘంలో అదనపు నిర్మాణ పనులకు శుక్రవారం న్యాప్‌క్యాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు భూమిపూజ నిర్వహించారు. అదనపు నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరి చేసినట్లు తెలిపారు. ఎంపిటిసి నిధులతో రూ.1లక్ష60వేల బోరుమోటర్ మంజూరిచేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, జడ్పిటిసి కొమిరిశెట్టి విజయ, సెస్‌డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు పాపగారి వేంకటస్వామిగౌడన, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్యాల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, సంఘ నాయకులు అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, మైసిరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, చెన్నారెడ్డి కిష్టరెడ్డి లతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సౌడాలమ్మ కళ్యాణ మహోత్సవం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సౌడాలమ్మ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 16వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం పట్నం, కళ్యాణం, గావు పట్టుట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, సర్పంచి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ అబ్రహం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, నాయకులు ఈర్లపల్లి రాజు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం చివరిరోజు దిష్టికుంభం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మోత్కుపల్లి గణేష్, ధర్ర అంజయ్య, కొట్టే కిష్టయ్య, మోత్కుపల్లి మధు, పాటి సుధాకర్, పొంచెట్టి అంజయ్య, బొడ్డు కృష్ణ, పత్తిపాక శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు 10 డెలివరీలు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు 10 డెలివరీలు చేసినట్లు మెడికల్ సూపరిండెంట్ రేగులపాటి మహేష్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెలివరీలలో ఆరు సాధారణ కాన్పులు,



నాలుగు ఆపరేషన్లు చేయడం జరిగిందన్నారు. డెలివరీలో పాల్గొన్న డాక్టర్లు, సిబ్బందిని అభినందించారు. మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ అయి ఆడబిడ్డ జన్మిస్తే వారికి ఉయ్యాల ఇస్తున్నామని తెలిపారు. వేములవాడ, చుట్టుపక్కల మండలాల ప్రజలు ఏరియా ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య సుధా, సంతోష్‌చారి, తిరుపతి, జ్యోతి, హెడ్ నర్సు స్టెల్లా, స్టాఫ్ నర్సు భాగ్యలక్ష్మి, లక్ష్మి దేవరకొండ, అరుణ్‌సాయి, జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల క్రాసింగ్ వద్ద కొత్తగా వేసిన రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి శుక్రవారం గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు కావడంతో వాహనాలు చాలా స్పీడ్‌గా వెళ్తున్నాయని, దీనివల్ల ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది కాబట్టి త్వరగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి విన్నవించినట్లు తెలిపారు.

# ఈనెల 21 మ్యూజికల్ కాన్సెప్ట్ ఈవెంట్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బి4 అధ్వర్యంలో ఈ నెల 21న మ్యూజికల్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బి4 ఫౌండేషన్స్ సభ్యులు మోహన్ కృష్ణ వర్మ తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ మ్యూజికల్ కాన్సర్ట్ నిర్వహించి వాటి ద్వారా వచ్చే అదాయంను సామాజిక సేవకు ఉపయెగించడం జరుగుతుందని అన్నారు. 300 టికెట్, సెగ్మెంట్‌ల టికెట్ ధరలను నిర్ణయించడం జరిగిందని అన్నారు. వితంతులకు ఉపాది అవకాశాలు, వృద్దులకు చేయిత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. టికెట్‌లను అన్‌లైన్ బుక్ మై షో, సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ ఘట్, అంబేద్కర్ చౌరస్తా, రాజు పాన్ షాప్, వేములవాడ భాస్కర్ ప్రదేశాలలో టికెట్‌లను లభిస్తాయని తెలిపారు. ఈ వెంట్‌లను నిర్వహిస్తు సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు నవీన్ కుమార్, విలాస్, కీర్తన రెడ్డి, కిరణ్, వంశీకృష్ణ, భానుప్రకాష్, లవన్, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర లాభాలకు ఆయిల్ పామ్ సాగు చేయండి

## -జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సుస్థిర లాభాలకు ఆయిల్‌పామ్ సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతు అయిల్‌పామ్ సాగుకు ఆమ్ముకోడానికి ఇబ్బంది ఉండుదు, పంట మొక్కలు ఇచ్చిన కంపెని వారు ఇచ్చి దళారులు లేకుండా నేరుగా కోనడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటితే నాల్గవ సంవత్సరం నుండి 30 సంవత్సరాల వరకు ప్రతి జూలై నెల నుండి నిరంతర దిగుబడి వస్తుందని అన్నారు. రైతు యజమాన్యాన్ని బట్టి పంట దిగుబడి ఎకరానికి 10 నుండి 15టన్నుల వస్తుందని అన్నారు. గరిష్ట ధరలు టన్నుకు 10వేల నుండి 24వేల ధర ఉంటుందని అన్నారు. సందేహాల ఉంటే దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అన్నారు.

# గీతనగర్, శివనగర్ పాఠశాలను పరిశీలించిన ఆర్‌జెడి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు గీతనగర్, శివనగర్ పాఠశాలల శుక్రవారం ఆర్‌జెడి సత్యనారయణ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కవగా ఉండి, జిల్లాలోనే మొదటి స్థానం ఉండటానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. లైబ్రరీ కంప్యూటర్, లాబ్, సైన్స్ లాబ్ ఆటామిక్‌లాబ్, డైనింగ్ హాల్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించాలని సూచించారు. శివనగర్ మనబస్తి, మనబడిలో ఎన్నికైన పాఠశాలలో ప్రభత్వం సరఫరా చేసిన డిజిటల్ టీవిలను, సోలార్ విద్యుత్, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. విద్యార్థులు రాసిన సిరిసిల్ల సిరిమల్లె పుస్తకాన్ని ప్రధానోపాధ్యాయిలు పరబ్రహ్మమూర్తి ఆర్‌జెడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రమేష్, విద్యాధికారి రఘుపతి, కోఆర్డినేటర్ విద్యాసాగర్, నాగుల భాగ్యలక్ష్మి, శ్రీధర్, కౌన్సిలర్ దేవదాస్, మల్లరపు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ సేవా కార్యక్రమం

తొర్రూరు రూరల్, మే19, ప్రభాతవార్త

మున్సిపాలిటీ కేంద్రంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ మోహన్ సతీమణి భవాని పుట్టినరోజు సందర్భంగా ఎల్‌వైఆర్ గార్డెన్‌రోడ్డులోని చలివేంద్రం వద్ద 23కూల్‌వాటర్‌క్యాన్లు, 25కేజిల పెరుగన్నం వితరణ చేశారు.

# మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**మందమర్రి, ప్రభాతవార్త**

శుక్రవారం మందమర్రి ఏరియా కేకే 5 గని ఆవరణలోని బలరాం వనం మంకీ ఫుడ్ కోర్ట్‌లో మందమర్రి పర్యావరణ అధికారి ప్రభాకర్ నిజాంబాద్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆర్వో దేవానంద్‌లు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అడవులు అంతరించిపోవడం వలన చెట్లను నరికి వేయడం మూలంగా పర్యావరణ సమస్య తలెత్తుతుందన్నారు. అంతేకాకుండా విచ్చలవిడిగా విద్యుత్ వినియోగంతో పాటు వాహనాల వినియోగం వల్ల కూడా పర్యావరణం కాలుష్యమయంగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారంలో భాగంగా సింగరేణిలో పెద్ద



ఎత్తున మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కేకే 5గని పై సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పా బలరాం ఒక్కరే వేయ్యి మొక్కలు నాటారని చెప్పారు. డైరెక్టర్ నాటిన మొక్కలు ఈ రోజు పెరిగి పెద్దయి వనాలను తలపిస్తున్నాయని చెప్పారు. ఈ ఫుడ్ కోర్ట్ వల్ల పశుపక్షాదులు ఆకలిని తీర్చుకుంటాయని తెలిపారు. సింగరేణి గనులు డిపార్ట్‌మెంట్‌లు పరిసర ప్రాంతాలన్ని పచ్చదనంతో హరిత శోభను సంతరించు కున్నాయన్నారు. భావితరాలు బాగుండాలన్న మానవాళి జీవన మనుగడ మరింత ముందుకు సాగాలన్న మొక్కలే జీవనాధారం అనే జీవిత సత్యాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అనంతరం కేకే 5 ఇంచార్జి మేనేజర్ శ్రీకాంత్ సంక్షేమ అధికారి కార్తీక్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గని గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, వర్క్ మెయిన్ ఇన్స్‌పెక్టర్ సారయ్య, రక్షణ కమిటీ సభ్యులు శశి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ పాలాభిషేకం చేసిన వీఆర్ఏలు

**హాజీపూర్, ప్రభాతవార్త**

వీఆర్ఏల క్రమబద్ధీకరణపై నిర్ణయం తీసుకుంటూ రాష్ట్ర క్యాబినేట్ ఆదేశాలు జారీ చేయడం పట్ల మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేస్తూ కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హాజీపూర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో ఉన్న 23వేల మంది వీఆర్ఏలను క్రమబద్ధికరిస్తామని 2017 ఫిబ్రవరి 27న అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీని నిలుపుకోవడం పట్ల వీఆర్ఏలు కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ, విద్యా అర్హతలు బట్టి వివిధ శాఖల్లో భర్తీ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇవ్వడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు సోగాల క్రిష్ణ మాట్లాడుతూ వీఆర్ఏలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవడం సంతోషకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23వేల వీఆర్ఏల కుటుంబాల్లో వెలుగును నింపిన సీఎం కేసిఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. వీఆర్ఏల రెగ్యులైజేషన్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని అన్నారు. కొత్త సచివాలయంలో మొదటగా తమ సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావడం సంతోషకరమని, అది కూడా తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా శుభవార్త చెప్పారని ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ



కార్యక్రమంలో వీఆర్ఏలు దొండ కమలాకర్, సోగాల నవీన్ రాజ్, ఆనే సత్యనారాయణ, దేవి సంతోష్, దమ్మల మల్లేష్, సోగాల గడ్డం చంద్, చల్లం మహేష్, బంటు కిరణ్, దేవి భీమయ్య, చల్లం చంద్రయ్య, బండి సలమ్మ, దేవి సుమన్, సోగాల రాజయ్య, మర్గుల భానుచందర్, మేక ఆనంద్, సోగాల వినోద్, రభియా పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సిఓఈ విద్యార్థికి అడిషనల్ కలెక్టర్ అభినందన

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సిఓఈ) బెల్లంపల్లి విద్యార్థి కొండ గొర్ల సిద్దార్థను మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ ఘనంగా సన్మానించి ప్రత్యేక ప్రశంసాపత్రం అందజేసినట్లు శుక్రవారం ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ఇటీవల వెలువడిన ఎస్ఎస్సి పరీక్షలో 10జీపీఏ సాధించి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన సిద్దార్థను కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్‌కు 10జిపిఏ సాధించడంతో పాటు 100శాతం ఫలితాల కోసం అమలు చేసిన ప్రత్యేక ప్రణాళిక గురించి వివరించారు. అదేవిధంగా సన్మానం అనంతరం విద్యార్థి కొండగట్టు సిద్దార్థ తన విజయానికి ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ చేసిన ప్రత్యేక కృషిని తెలియజేయడంతో కలెక్టర్ ప్రత్యేకంగా సిబ్బందిని ప్రిన్సిపల్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్ కుమార్, కోటి చింతల మహేశ్వర రావు, సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయాధికారి రామల బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం మీద అవగాహన కార్యక్రమం

**మందమర్రి, ప్రభాతవార్త**




జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కాలుష్య మండలి నిజామాబాద్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన సదస్సును శుక్రవారం కెకె 5 గనిపై నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా పర్యావరణ అధికారి పి. ప్రభాకర్ ఇంచార్జ్ మేనేజర్ పాల్గొని వారు మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మన గాంధీజీ కలలుగన్న పరిశుభ్రత తీసుకురావాలని అన్నారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, ప్రజలు అందరూ పర్యావరణరహితమైన జీవన విధానం అలవాటు చేసుకోవాలని కోరారు. అనంతరం మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ ఉద్యోగుల అందరితో చేయించారు. ఆ తర్వాత కెకె 5 పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ మిట్టపల్లి సూర్యనారాయణ, ఏఐటియూసి రిప్రెజెంటేటివ్ సంపత్ కెకె 5 గని అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 2000 నోటు రద్దు అంటూ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న వార్త

**మందమర్రి, ప్రభాతవార్త**

**మొదటి పేజి తరువాయి :** శుక్రవారం సాయంత్రం సోషల్ మీడియాలో 2వేల నోట్ల ఉపసంహరణ సెప్టెంబర్ 30 డెడ్ లైన్ అని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దేశంలో మోడీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది 2వేల రూపాయల నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటూ నిర్ణయం తీసు కుంది. కొత్తగా 2వేల నోట్ల ముద్రణ ఉండదని, మార్కెట్‌లో ఉన్న నోట్లను బ్యాంకుల్లో మార్చు కోవాలంటూ 2023, మే 19వ తేదీన ఆర్బీఐ ప్రకటించింది. మే 23 నుంచి ఆర్‌బిఐ రీజనల్ ఆఫీసుల్లో 2వేల నోట్లను మార్చుకోవచ్చని ఆర్బీఐ పేర్కొంది. రూ.2వేల నోట్లను సర్క్యులేషన్‌లో ఉంచొద్దని బ్యాంక్‌లకు ఆదే శించింది. దేశంలో ఉన్న 19 ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో రూ.2వేల నోట్ల మార్పిడికి అవకాశం కల్పి స్తున్నట్లు తెలిపింది.

## ఎమ్మెల్యేను కలిసిన ఖానాపూర్ మున్సిపల్ కమీషనర్

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



ఇటీవల ఖానాపూర్ మున్సిపాలిటికీ బదిలీపై వచ్చిన కమీషనర్ మనోహర్ శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్‌ను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందించారు. విధులలో నిజాయితీగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఆయనవెంట మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్, కౌన్సిలర్ పరిమి సురేష్, తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు శిభిరాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

**ముధోల్, ప్రభాతవార్త :**



ప్రభుత్వం అంధత్వ నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ అన్నారు. ముధోల్ మండలంలోని బోరేగామ్‌లో ఏర్పాటుచేసిన రెండోవిడత కంటి వెలుగు శిభిరాన్ని ఎంపిడివో సురేష్‌బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ సమగ్ర కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు మండలంలోని వడ్తాల్ గ్రామ పరిధిలోని కనకాపూర్ డిస్ఫ్యూటల్ ల్యాండ్‌లో బౌండ్రి ప్లాంటేషన్ కొరకు ఉపాధిహామీ కూలీలు గుంతలు త్రవ్వారు. ఈ పనులను ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శిరీష, టెక్నికల్ అసిస్టెంట్, వైద్యులు, కంటి వెలుగు సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎమ్మెల్యే విఫలం

### - బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి

**బేల, ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటానికి వస్తున్నా మీ అడపడుచుగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బేల మండలంలోని పాటన్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఆమెకు గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్‌లో అభివృద్ధి కేవలం ప్రకటనలకే పరిమితమైందని, గ్రామాలలో ప్రజలకు కనీస వసతులు లేవని పేర్కొన్నారు. రాష్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల నుంచి డబ్బులు కట్టించుకొని ఇప్పటి వరకు గొర్రెలు పంపిణీ చేయలేదని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట నాయకులు జీవన్‌రెడ్డి, సాదిక్, అంక్లేష్, శ్రీనివాస్, ప్రమోద్, నితిన్, వినోద్, విఠల్, కాంత, భాగ్యలక్ష్మి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

